క్లుప్తంగా

నేటి నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపు

చెరుకుపల్లి: చిన్నారుల ఆధార్ కార్డు ఎన్‌రోల్ మెంట్ కోసం ప్రత్యేక క్యాంపు నిర్వహించటం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని ఎంపీడీవో షేక్ మహ బూబ్ సుభాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండల కేంద్రంలోని వెలుగు కార్యల యంలో గురువారం నుంచి 0–5 సంత్సరాల చిన్నారులకు ఆధార్ కార్డు ఎన్‌రోల్‌మెంట్ చేయటం జరుగుతుందని, తల్లిదండ్రులు పిల్లల జనన ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రుల ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకొని పిల్లలతో పాటు రావాలన్నారు. మండలంలోని 0-5 వయసుగల పిల్లలు అందరికి ఆధార్ ఎన్‌రోల్ మెంట్ పూర్తయ్యే వరకు ఈ క్యాంపు నిర్వహి స్తామని ఇందుకు ఎటువంటి రుసుం చెల్లించ వలసిన అవసరం లేదని ఎంపీడీవో తెలిపారు.

నేడు చెరుకుపల్లిలో రెవెన్యూ సదస్సు

చెరుకుపల్లి: భూ సమస్యలను పరిష్కరించేం దుకు మండల కేంద్రంలో 1, 2 సచివాలయాల వద్ద గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించ టం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఈవూరి విజయ్ బాబు బుధవారం తెలిపారు. గ్రామంలోని రెండు సచివాలయాల పరిధిలో భూ సమస్యలు ఉన్న వారు ఈ సదస్సులో పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

నీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్

చుండూరు(వేమూరు): నీటి సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడదల చేయడం జరిగిందని తహసీల్దారు నాగరాజు తెలిపారు. ఈ నెల 14వ తేదీన నీటి సంఘాల ఎన్నికలు నిర్వహిం చడం జరుగుతుందని ఆయన తెలిపారు. 14వ తేదీ ఉదయం నీటి సంఘాల డైరెక్టర్లను ఎన్ను కుంటారు. మధ్యాహ్నం నీటి సంఘం అధ్య క్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవడం జరుగు తుందని, చుండూరు మండలంలో 6 నీటి సం ఘం అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుం దన్నారు. యడ్లపల్లి నీటి సంఘం, మోదు కూరు 1, 2, వేటపాలెం, మండూరు, పెదగా దెవర్రు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిం చడం జరుగుతుందని ఆయన బుధవారం తెలిపారు. నీటి సంఘాల పరిధిలోని గ్రామ సచివాలయం, ప్రభుత్వ పాఠశాలలు, రైతు భరోసా కేంద్రాల్లో ఓటర్ల లిస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.

సాధన మండలిలో గీతా జయంతి



భట్టిప్రోలు: భట్టిప్రోలు సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమం 50వ వార్షికోత్సవం, గీతా జయంతి మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన కావిం చి పాదుకలకు అభిషేకాలు, జగద్గురువు శ్రీకృ ష్ణ పరమాత్మకు అష్టోత్తర శతనామాలతో పూజ, శ్రీమద్భగవద్గీతా పారాయణ, కర్పూర యజ్ఞం శాస్త్రోక్తంగా జరిపారు. భక్తులకు ఆత్మూరి వెంకట సుబ్బారావు, బూర్లె సుధీర్‌లు ప్రసాదాలు అందజేశారు. గురువారం మధ్యాహ్నం సర్వసభ్య సమావేశం జరుగుతుం దని, ఉదయం రిటైర్డ్ సైన్స్ ప్రొఫెసర్ (రఘు చంద్ర దాసు) కేఎస్ రావుచే ఆధ్యాత్మిక ప్రవ చనం జరుగుతుందని సాధన మండలి అధ్య క్షురాలు బూర్లె అరుణకుమారి తెలిపారు.

సత్రం ఆవరణలో దుకాణాల తొలగింపు



వెల్లటూరు(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం వెల్లటూరు దేవదాయ ధర్మాదాయ శాఖ పరి ధిలోని లోకల్ ఫండ్ సత్రం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా ఆవరణలోని దుకాణాలను తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, దేవదాయ శాఖ, గ్రామ పెద్దల సమక్షంలో దుకాణాలలోని కలప తదితర వస్తు వులను భద్రపరిచారు. అధికారుల ఆదేశాను సారం ఆయా వస్తువులకు వేలం నిర్వహించ నున్నట్లు కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు తెలిపారు. రూ.70 లక్షల వ్యయంతో ఈ లోకల్ ఫండ్ సత్రం నిర్మిస్తున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో వీఆర్వో శివరామకృష్ణ, గ్రామ పెద్దలు మోటూరు పుణ్య శ్రీనివాసరావు (చినబాబు), ఎంపీటీసీ సభ్యులు వాకా వెంకటనారాయణ, పోలీస్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు కేంద్రీయ విద్యాలయ క్రీడా దినోత్సవం

తెనాలి: సమీప జగ్గడిగుంటపాలెంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ వార్షిక క్రీడా దినో త్సవాన్ని గురువారం నిర్వహించనున్నారు. కేం ద్రీయ విద్యాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి ఈ వేడుకలు జరుగుతాయని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్‌లోని కేవీఎస్, ఆర్‌ఓ విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ ఎం.రాజేశ్వరరావు పాల్గొంటారు. విశిష్ట అతిథులుగా తెనాలికి చెం దిన అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షేక్ షబీనా, పారా ఇంటర్నేషనల్ వాలీబాల్ క్రీడాకారుడు పి.నాగరాజు పాల్గొంటారని వివరించారు.

ఆకాశంలో మబ్బులు..

ఆందోళనలో రైతులు

- వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న వేళ చిరుజల్లులు
- హుటాహుటిన వరికుప్పలు వేస్తున్న రైతన్నలు



చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లిలో ఒదెలు తిరగేస్తున్న రైతులు

రేపల్లె రూరల్: ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి అనేక ఒడిదొడుకులు ఎదుర్కొని సాగును ప్రారంభించి చివరి దశకు చేరిన రైతన్నలను తుపానులు, వర్షాలు ఆందోళనలకు గురి చేస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా తెగుళ్ల లేకపోవటంతో పంట దిగుబ డులు ఆశించిన స్థాయిలో వచ్చే అవకాశం ఉండటం తో రైతులు ఆనందంగా ఉన్న తరుణంలో బుధ వారం ఆకాశంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా వచ్చిన మబ్బులతో రైతులు కలవరపడుతున్నారు. ఉదయం 11 గంటల వరకు సాధారణంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా ఆకాశంలో కారుమ బ్బులు పట్టటం, చిరుజల్లులు కురవటంతో రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలకు వర్షం పడితే తీవ్ర నష్టం తప్పదని రైతులు భయపడుతున్నారు. ఇప్పటికే కోతలు కోసి ఒడెలపై ఉన్న పంటను కాపాడుకునేందుకు రైత న్నలు హుటాహుటిన వరికుప్పలు వేయిస్తున్నారు. ఈ ఖరీఫ్‌లో నియోజకవర్గంలో 68,721 ఎకరాలలో వరి పంటను రైతులు సాగు చేయగా ఇప్పటికే 7 వేల నుంచి 8 వేల ఎకరాలకుపైగా కోతలు కోయిం చి ఉన్నారు. మిగతా పంట కోతకు సిద్ధంగా ఉంది. ఈ తరుణంలో వర్షం కురిస్తే తీవ్ర నష్టం తప్పదని, ఇటీవల వచ్చిన తుపానుతో నేలకొరిగిన పంటను నిలబెట్టుకునేందుకు కొంత వ్యయమవ్వగా మరలా వర్షం కురిస్తే నేలకొరుగుతుందని భయాందోళన లకు గురవుతున్నారు. నేలకొరిగిన పంటను కోతలు కోయించుకునేందుకు ఎకరాకు రూ.7 వేల నుంచి రూ.9 వేల వరకు కోత కూలీ చెల్లించాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పేటేరు, కారుమూరు, మోర్లవారిపాలెం, పెనుమూడి, చెరుకుపల్లి గుళ్ళపల్లి, కావూరు, కనగాల తదితర గ్రామాలలో సగానికిపైగా కోతలు పూర్తవ్వగా, నగరం, నిజాం పట్నం మండలాల్లో వరి పంట వివిధ దశల్లో ఉం ది. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి వరి కోతలు ప్రారంభించిన రైతులకు వాతావరణంలో ఏర్పడు తున్న మార్పులతో వస్తున్న చిరుజల్లులు మరింత ఆందోళనలు కలిగిస్తున్నాయి.



రేపల్లె మండలం పేటేరులో కుప్పలు వేస్తున్న రైతులు

స్మార్ట్ మీటర్లపై సందేహాలను నివృత్తి చేయాలి

పట్టణాభివృద్ధి సంఘ కార్యదర్శి మోహనరావు



రేపల్లె రూరల్: విద్యుత్ విధానాలు విద్యుత్ విని యోదగారులను త్రిశంకు స్వర్గంలో పడవేసేలా ఉన్నాయని పట్టణాభివృద్ధి సంఘ కార్యదర్శి సి.వి.మోహనరావు అన్నారు. స్థానిక కార్యాలయం లో బుధవారం ఆయన మాట్లాడారు. పట్టణంలో ప్రస్తుత విద్యుత్ మీటర్లకు బదులుగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు గానీ, మార్చుకోమని గానీ స్థానిక, జిల్లా సర్కిల్ విద్యుత్ అధికారులు నేటికి ఎటువంటి సమాచారం అందించలేదన్నారు. పట్ట ణంలోని విద్యుత్ వినియోగదారులకు తెలియజేయ కుండా అధికారుల నుంచి ఆదేశాలు రాకుండానే అదానీ ప్రైవేట్ సంస్థ వ్యక్తులు గృహ యజమాను లకు, విద్యుత్ వినియోగదారులకు ముందస్తు సమాచారం అందించకుండా ఆకస్మికంగా అమర్చు తుండటంతో వినియోగదారులు ఆందోళన చెందు తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ మీటర్ల పోస్టు పెయిడ్ విధానంతో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. కరెంటు వాడు కున్న తరువాత ఇచ్చే బిల్ కం నోటీసులో ఎంత విద్యుత్ వాడుకొన్నదీ, యూని ట్‌కి ఎంత రేటు, ఏఏ పద్దుల కిం ద ఎంత వసూలు చేస్తున్నారన్న సమాచారం నమోదు చేయబడి ఉంటుందని, బిల్లు చెల్లించడానికి 15 రోజులు గడువు, పెనాల్టీతో మరో 15 రోజులు ఉంటుందని, అప్పటికి చెల్లించ కపోతే, కనెక్షన్ కట్ చేసే వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. స్మార్ట్ మీటర్లు అమర్చితే, ముం దుగా డబ్బులు చెల్లించి రీచార్జి చేయించుకుంటేనే విద్యుత్ సరఫరా అవుతుందని, డబ్బులు అయిపో గానే విద్యుత్ సరఫరా ఆగిపోతుందని, యూనిట్‌కు ఎంత రేటు, ఏఏ పద్దుల కింద ఎంత వసూలు చేస్తున్న వివరాలు ఉండవన్నారు. స్మార్ట్ మీటర్ ఖరీదు ఎంత, వినియోగదారులు చెల్లించాలా, ఉచితమా తదితర సందేహాలు వినియోగదారులను సందిగ్ధంలో పడే స్తున్నాయని, దీనిపై ప్రభుత్వ వ్యతిరేకత ప్రబలు తున్నదని చెప్పారు. పేద, మధ్య తరగతి వినియోగ దారులు, చిన్న చిన్న వ్యాపారులు ఆర్థికంగా ఇబ్బంది లకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధి కారులు విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లపై సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.

యాజలిలో పొలం పిలుస్తోంది



మాట్లాడుతున్న ఏవో సుమంత్‌కుమార్

కర్లపాలెం: రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని ఏవో సుమంత్‌కుమార్ చెప్పారు. బుధవారం యాజలి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ అన్ని రైతు సేవా కేంద్రాల్లో ప్రభుత్వం ధాన్యం విక్ర యాలకు ఏర్పాట్లు చేసిందని చెప్పారు. ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలు రూ.2,320, సాధారణ రకం క్వింటాలు రూ.2,300కు కొనుగోలు చేస్తారని చెప్పారు. హమాలి, రవాణా చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందని ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజు లలో నగదు రైతుల ఖాతాలలో జమ చేస్తారని చెప్పారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్ప డినందున రైతులు వరి కోతలు చేపట్టవద్దని సూచించారు. రబీ సీజన్‌లో సాగు చేసే రైతులు పంట నమోదు చేయించుకోవటంతో పాటు ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో భాగ్యలక్ష్మి, వ్యవసాయకుడు గోపీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

క్రీస్తు పుట్టుకలోని ఆంతర్యాన్ని తెలుసుకోండి



కేక్‌కట్ చేస్తున్న పాస్టర్ శ్యామూల్, ప్రభుదాసు

తెనాలిఅర్బన్: యేసుక్రీస్తు పుట్టుకలోని ఆంతర్యాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని రెవరెండ్ ఎం.లీలా, రెవరెండ్ పల్లె శ్యామూల్‌లు పేర్కొన్నారు. 19వ వార్డులోని స్తుతి సువార్త చర్చిలో బుధవారం సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను ప్రపంచం లోని అన్ని దేశాలు ఎంతో ఘనంగా జరుపుకుం టాయని తెలిపారు. యేసుక్రీస్తు చూపిన క్షమ,దయ గుణాలను కలిగి ఉండాలని సూచిం చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అలాగే నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఝాన్సీరాణి, రోహి, సలోమి, ప్రభుదాసు, కిషోర్, చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గీతా రథయాత్ర



మార్కెట్ సెంటర్‌లో నిర్వహించిన గీతా రథయాత్ర

తెనాలి: గీతాజయంతి సందర్భంగా బుధవారం పట్టణంలో వైభవంగా గీతా రథయాత్రను నిర్వహించారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లోని కోదండరామాలయం నుంచి గోవర్ధన స్వామి ఆలయం వరకు గీతా రథయాత్ర సాగింది. సీతా రాములతో లక్ష్మణుడు, ఆంజనేయుడు, శ్రీకృష్ణ భగవాన్ విగ్రహాలను అలంకరించి ఊరేగిం చారు. భజరంగదళ్, తెనాలి శాఖ, విశ్వహిందూ పరిషత్, హిందూ చైతన్యవేదిక కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. త్రిదండి చినజీయర్ స్వామి శిష్యుడు నరేంద్రస్వామి హార తిచ్చి రథయాత్రను ప్రారంభించారు. అవ్వారు శ్రీనివాసరావు, అంబటి మారుతి వరప్రసాద్, పొట్టిమూర్తి, శ్రీనివాసరావు పర్యవేక్షించారు. రామాంజనేయులు, శేఖర మూర్తి, చరణ్ ,రమా దేవి, శారద, విజయలక్ష్మి, వేదశ్రీ తదితరులు పాల్గొన్నారు. గోవర్ధనస్వామి దేవాలయానికి చేరుకున్న రథయాత్రకు అర్చకులు ఘన స్వా గతం పలికారు. హారతులిచ్చి పూజలు నిర్వహిం చారు. ప్రసాద వితరణ చేశారు.

14 మండల పరిషత్ సమావేశం

తెనాలిరూరల్: తెనాలి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 14న న్విహించనున్నట్టు ఎంపీడీవో అత్తోట దీప్తి బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. కొత్తపేటలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఉదయం 10.30 గంట లకు సమావేశం జరుగుతుందన్నారు. ఎంపీపీ ధర్మ రాజుల చెన్నకేశవులు అధ్యక్షతన జరిగే సమావేశా నికి సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

నేటి నుంచి సర్పంచ్‌లకు, అధికారులకు శిక్షణ

కర్లపాలెం: సుస్థిరాభివృద్ధి, లక్ష్యసాధన అం శాలపై ఈ నెల 12, 13 తేదీలలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే శిక్షణ కార్యక్రమాలకు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, విలేజ్ అసిస్టెంట్లు కూడా హాజరవుతారని ఎంపీడీవో తెలి పారు. అలాగే ఈ నెల 16,17 తేదీలలో జరిగే శిక్షణ కార్యక్రమాలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ వ్యవసాయ సహాయ కులు, ఎనర్జీ, వెటర్నరీ, ఫిషరీస్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు హాజరవుతారని అన్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఉచిత శిక్షణ

ఖాజీపాలెం(కర్లపాలెం): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఖాజీపాలెం కేవీఆర్, కేవీఆర్, ఎంకేఆర్ కాలేజీలో స్కిల్ హబ్ సెంట ర్‌లో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్యాధికారి ప్రణయ్ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లాలోని వనరులు, డిమాండ్ ఆధారంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సును 3 నెలలు ఉచితంగా అంది స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.శివప్రసాద్ తెలి పారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు యువతీ యువకులు డిసెంబర్ 15వ తేదీ లోపు దరఖాస్తు చేయాలని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. పూర్తి వివరాలకు 9640695229 నం బర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.

భగవద్గీత ప్రతి ఒక్కరూ ఆచరించదగినది

భట్టిప్రోలు: శ్రీకృష్ణ పరమాత్మ బోధించిన భగవద్గీత ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆచరించదగినదని ఎస్ఎస్ఎఫ్ బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర రావు పేర్కొన్నారు. బుధవారం భట్టిప్రోలు మండలం సూరేపల్లిలోని అభయాంజనేయ స్వామి, అద్దేపల్లిలోని అమ్మవారి చెట్టు వద్ద రామాలయంలో సామూహిక హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా హేమశంక రరావు మాట్లాడుతూ భగవద్గీత ప్రపంచ మానవాళికి మార్గదర్శి అని, గీతను పఠిం చడం ద్వారా వ్యక్తిగత, కుటుంబ, సామాజిక పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యన్నారాయణ, జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వర రావు, మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాస రావు, మహిళా కన్వీనర్ కుక్కల రాజ్యలక్ష్మి, బూర్లె అరుణ కుమారి, ధర్మ ప్రచారక్ చిం తల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు అవసరం

ఈవోపీఆర్‌డీ పులి శరత్‌బాబు



బాపట్ల: గ్రామాల్లో మౌలిక సదు పాయాల కల్పనకు సమగ్ర ప్రణాళి కలు అవసరమని ఈవోపీఆర్‌డీ పులి శరత్‌బాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఈవోపీఆర్‌డీ పులి శరత్‌బాబు మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలని సూచిం చారు. గ్రామాభివృద్ధిలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత కార్యక్రమా లపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడ టంతో పాటు మౌలిక సదుపాయాలపై ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్ మరియమ్మ, ఏపీఎం సురేష్, పం చాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు పెంచిన కూటమి ప్రభుత్వం



మండూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు అడపా వేమరెడ్డితో వరికూటి అశోక్‌బాబు

చుండూరు(వేమూరు): కూటమి ప్రభుత్వం అధి కారం చేపట్టిన తర్వాత విద్యుత్ వినియోగదారు లకు విద్యుత్ చార్జీలు రెండు సార్లు పెంపుదల చేయడం జరిగిందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. చుండూరు మండ లంలోని మండూరు గ్రామంలో గ్రామ పార్టీ కార్యవర్గ సభ్యులను బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా అడపా వేమరెడ్డిని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముం దు విద్యుత్ చార్జీలు పెంపుదల చేయమని చెప్పి అధికారం చేపట్టిన తర్వాత రెండు సార్లు విద్యుత్ చార్జీలు పెంపుదల చేసిందని, విద్యుత్ వినియో గదారులు గమనించాలని ఆయన సూచించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించడం జరిగిం దన్నారు. సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలను అటకెక్కించారని ఆయన తెలిపారు. వేమూరు నియోజకవర్గంలో గ్రామ కమిటీ నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటి వరకు 31 గ్రామాల్లో గ్రామ కమిటీ వేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అప్పు చేసి సంక్షేమ పథకాలు అమలు చేసారని, ఆంధ్రప్రదేశ్ శ్రీలంకగా మారు తుందన్న ఆరోపణలు చేసిన కూటమి నాయ కులు అధికారం చేపట్టిన వెంటనే రూ.72 వేల కోట్లు అప్పు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజేంద్ర, పిల్లి కిషోర్, గోపి, శివనాగరాజు, మాణ్యకరరావు, శివప్రసాద్, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

కేరళ రాష్ట్రంపై బీజేపీ వివక్షను మానుకోవాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణిలాల్



రౌండ్ టేబుల్ సమావేశంలో సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులు

రేపల్లె రూరల్: కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్ష మానుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణిలాల్ డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంకు సంఘీభావంగా బుధవారం సాయంత్రం సీపీఎం కార్యాలయంలో పలు ప్రజా సంఘాల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేరళ రాష్ట్ర ప్రజలకు ప్రజా తంత్ర వాదులు, ప్రజలు అండగా నిలవాలన్నారు. కేరళ ప్రజల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీజేపీ పాలన లేని రాష్ట్రాలను శాసిస్తూ తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు కక్షపూ రితంగా వ్యవహరిస్తోందన్నారు. కేరళలో సీపీఎం నాయకత్వంలో ఉన్న వామపక్ష ప్రభుత్వానికి అనేక ఆటంకాలు, అడ్డంకులు కల్పించి న్యాయపరంగా రావాల్సిన నిధులను రాకుండా అడ్డగిస్తోందన్నారు. రాష్ట్ర సంక్షేమానికి అప్పులు చేయటానికి అనుమ తులు సైతం నిరాకరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఇప్పటికైనా బీజేపీ కేరళ రాష్ట్రంపై కక్షపూరిత రాజకీయాలను మానుకోవాల న్నారు. సమావేశంలో పలు ప్రజా సంఘాల నాయ కులు కేవీ లక్ష్మణరావు, గోపి, కే ఝాన్సీ, కే సాయి ప్రసాద్, జే ధర్మరాజు, కృష్ణప్రసాద్, ఎం.సూర్య ప్రకాష్, కే నవీన్ పాల్గొన్నారు.

భూముల ఆక్రమణలు ఉపేక్షించం



రావిలంకలో భూములు సాగు చేస్తున్న వారితో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

కొల్లూరు: భూముల ఆక్రమణలను ఎట్టి పరిస్థి తుల్లో ఉపేక్షించబోయేది లేదని కొల్లూరు తహసీ ల్దార్ బి.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. బుధ వారం ఆయన మండలంలోని పోతార్లంక శివారు రావిలంకలో ఆర్‌సీ (రివర్ అండ్ కన్జర్వేషన్) పరి ధిలో ఉన్న భూములను పరిశీలించారు. గత కొం త కాలంగా కృష్ణా నది మధ్యలో ఉన్న రావిలంక భూములను కొంత మంది వ్యక్తులు చెట్లు నరికి సాగులోకి తీసుకువస్తున్నట్లు ఫిర్యాదులు అంద డంతో ఆయన ఈ పరిశీలన చేపట్టారు. నదీ పరి వాహక ప్రాంతంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం చట్టరీత్యా నేరమని భూముల సాగు చేపట్టిన వ్యక్తులను ఈ సంద ర్భంగా ఆయన హెచ్చరించారు. భూములు సాగు చేపడుతున్న వ్యక్తులు తాము సాగుకు సిద్ధం చేసుకున్న భూములకు పట్టాలు మం జూరు చేయాలని తహసీల్దార్‌ను కోరారు. అయితే ఆర్‌సీ పరిధిలోని భూములకు పట్టాలు మంజూరు చేయడం సాధ్యపడదని ఆయన తెలి పారు. మొదటి పర్యాయం ఎటువంటి చర్యలు చేపట్టకుండా వదిలి వేస్తున్నామని, తిరిగి భూము లను చదును చేసి, ఆ భూముల్లో సాగు చేసేం దుకు ప్రవేశించినట్లయితే చట్టపరమైన చర్యలు చేపట్టడంతో పాటు, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మైనర్లే వాహన చోదకులు

- అతివేగం, శబ్దాలతో ఆకతాయిల అల్లర్లు
- భయాందోళనలో పాదచారులు, వాహన చోదకులు

రేపల్లెరూరల్: బైక్ రైడింగ్ పట్టణంలో పాదచారులు, వాహన చోదకులను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. పిట్ట కొంచెం.. కూత ఘనం అన్నట్టుగా 18 ఏళ్ల లోపు చిన్నారులు (మైనర్లు) త్రిపుల్ రైడింగ్‌తో ద్వి చక్ర వాహనాలపై రకరకాల విన్యాసాలు చేస్తూ స్థానికు లను భయభ్రాంతులకు గురి చేస్తూ వారు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారు. మితిమీరిన వేగం, భయంకరమైన శబ్దాలతో పట్టణంలోని ప్రధాన కూడళ్ల, రహదారుల వెంబడి వెళుతూ వాహన చోదకులు చేస్తున్న హడావుడితో ప్రజల గుండెల్లో అం దోళనలు మిన్నంటుతున్నాయి. సాయంత్రం సమ యంలో రహదారుల వెంబడి పాదచారులు నడిచి వెళ్లాలంటే పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారుతున్నాయి. లైసెన్స్‌లు లేని వారు, 10వ తరగతి లోపు చదివే చిన్నారులే కాకుండా ఆకతాయిలు సైతం ఈ విధంగా ఎక్కువగా వాహనాలు నడుపుతూ కనిపి స్తుంటారు. ద్విచక్ర వాహనాలపై అతివేగంతో జన సం చారంలో వాహనాలను నడుపుతూ గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాన్ని నడపటం, త్రిపుల్ రైడింగ్‌లతో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు పట్టణం లో రోజురోజుకు పెరిగిపోతున్న అంశం అందరికి విది తమే. వాహన చోదకుల్లో అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ, రవాణా శాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ వాహన చోదకుల్లో నిర్లక్ష్య ధోర ణులు వీడటం లేదు. దీని ఫలితంగా చోటు చేసుకుం టున్న ప్రమాదాలతో గాయాల పాలవుతున్నారు. ప్రధాన రహదారుల వెంబడి పోలీసుల పహారా ఉన్న ప్పటికి ఈ విధంగా వాహనాలను నడుపుతూ ఆకతా యిలు, మైనర్‌లు పోలీసులకే సవాలు విసురు తున్నారు.

చెవులు చిల్లులు పడేలా శబ్దాలు

ద్విచక్ర వాహన చోదకులు తమ వాహనంలోని సైలె న్సర్‌కు ప్రత్యేక పరికరం అమర్చి ప్రధాన రహదా రుల వెంబడి నడుపుతూ ఒక్కసారిగా తీవ్ర శబ్దం వచ్చే విధంగా, చెవులు చిల్లలు పడే విధంగా శబ్దాలు చేసి అమితానందం పొందుతున్నారు. దీం తో చిన్నారులు, మహిళలు, వృద్ధులు ముఖ్యంగా గుండె జబ్బులు ఉన్న వారు ఆందోళనకు గురవుతు న్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాం



పట్టణంలో నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ త్రిబుల్ రైడింగ్, మైనర్ల రైడిం గ్‌లు, సెల్‌ఫోన్ డ్రైవింగ్ లపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. అదే విధంగా కేసులు నమోదైన వారికి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వ హిస్తాం. పాఠశాలలు, కళాశాలల్లో వాహనాలు నడిపే విధానంలో అనుసరించాల్సిన పద్ధ తులపై అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. సిబ్బందితో మరింత నిఘా ఏర్పాటు చేసి అతివేగంగా నడుపుతున్న వాహన చోదకులను, విపరీత శబ్దాలు చేసే వాహన చోదకులపై కేసులు నమోదు చేయటం జరు గుతుంది. తల్లిదండ్రులు తమ చిన్నారులకు వాహనాలను ఇవ్వరాదు.

– మల్లికార్జునరావు, పట్టణ సీఐ, రేపల్లె